## కొత్తగూడెం ఎయిర్ పోర్టుకు అడుగులు..?

- స్థల పరిశీలనకు ఈ నెల 23న రాక
- గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యల పరిశీలన
- పాల్వంచ, కొత్తగూడెంలో పలు ప్రాంతాలలో పర్యటన

5



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 17 జనవరి 2025
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- 100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు
- మద్దులపల్లి మార్కెట్ నిర్మాణంతో ఖమ్మం మార్కెట్ పై ఒత్తిడి తగ్గుదల
- ప్రపంచంలోనే మేటి మార్కెట్ హైదరాబాదులో నిర్మాణానికి ప్రణాళిక
- అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్, సీపీ లతో కలిసి సందర్శించిన మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మార్కెట్ లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, మిగతా 2లో..





### ప్రభుత్వ తోడ్పాటుతో...

## మహిళలు ఆర్థికంగా బలపడాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

3



## పత్తి మార్కెట్లో కాలిపోయిన పత్తికి నష్టపరిహారం చెల్లించాలి

- సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

5




## ఉద్యమాలే రైతులకు ఊపిరి..

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు భాగం

4

## అబ్బూరి పేరు తొలగించడం హేయమైన చర్య

- భట్టి విక్రమార్క కక్ష సాధింపు చర్యలా..?
- ఆయన పిరికిపంద చర్యకు నిదర్శనం
- బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు

5



# యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలి

- ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు జయ బాబు



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని సంపూర్ణ ఆరోగ్యం పంతులుగా ఉండాలని యువత పోటీ పరీక్షలలో పాల్గొని ఉద్యోగాలు సాధించడానికి కృషి చేసి జీవితంలో స్థిరపడాలని ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు అన్నారు. సింగవరం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కల్లూరి రామచంద్రయ్య మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో సింగవరం టిమ్ ప్రథమ విజేతగా నిలవగా సింగవరం ఏటీం ద్వితీయ విజేతగా నిలిచి ంది. మొదటి బహుమతి3000 లు,రెండవ బహుమతి2000 లను టోర్నమెంట్ చైర్మన్ కల్లూరి వెంకటేశ్వర్లు (రెవెన్యూ ఇన్స్పెక్టర్ దుమ్ముగూడెం) విజేతలకు అందించినారు. అనం తరం ఇటీవల ప్రభుత్వ పలు ఉద్యోగాలకు ఎంపికైన గ్రామప ంచాయతీ పరిధి వైట్ నాగారం గ్రామానికి చెందిన ముర్రం రాంబాబు జూనియర్ లెక్చరర్, యన్.లక్ష్మీపురం గ్రామానికి చెందిన ముర్రం రాజు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, కాటి బోయిన బాలనాగమ్మ పోలీసు కానిస్టేబుల్, సింగవరం గ్రామానికి చెందిన కల్లూరి సురేష్ రైల్వే లో ఇంజనీర్,లను ఘనంగా సన్మానించి, మెమొంటోసు ను బహూకరించారు ఈ సందర్భంగా ఏటీఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబు మాట్లాడుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జీవో నెంబర్: 3 తో పాటుగా 28 శాఖల జీవోలను కలిపి ప్రత్యేక చట్టం" చేయాలని ది:20.01.2025న భద్రాచలం ఐటిడిఏ ఎదుట తలపెట్టిన మహాధర్నాను ప్రతి ఆదివాసి యువత స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ కమిటీ కల్లూరి బొర్రయ్య ,భద్రయ్య, కల్లూరు శివ కిషోర్, ఉమా కిషోర్, వర్షా వెంకటేష్, నూప చిట్టిబాబు, పాయం గుట్టయ్య, ముర్రం రాజశేఖర్, పాయం గంగరాజు, ఉయిక రాంబాబు, విజయ, సోయం దేశిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. భద్రతా సిబ్బంది షిఫ్ట ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

# అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు

(మొదటిపేజీ తరువాయి..)

సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీ లించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగే శ్వర రావు మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ యార్డులో రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకర మని, దీనికి గల కారణాలు ఇంకా తెలియరాలే దని, ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు. ప్రమాదంలో పత్తి బేల్లు తగలబడుతు న్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించామని, 10 నిమిషాలలో ఫైర్ ఇంజన్ రావడం వల్ల ప్రమాద విస్తృతి తగ్గిందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు, ప్రమాదం ఎందుకు జరిగిందో కారణాలు తెలుసుకోవాల్సి ఉందని, మార్కెట్‌లో ఉన్న భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణ నలోకి తీసుకొని సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 100 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేయడం జరుగు తుందని అన్నారు. మార్కెట్‌కు చుట్టూ ఉండే రోడ్లు విశాలంగా, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలని, మన మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశు భ్రంగా ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో



వెయ్యి కోట్లు గాని, రెండు వేల కోట్లు గాని ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచి స్తుందని, విమానాశ్రయం దగ్గరలో ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్ మధ్యలో 400 ఎకరా లలో ఈ మార్కెట్ అభివృద్ధి చేయడం జరుగు తుందని అన్నారు. వరంగల్, నిజామా బాద్, ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్‌లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నా మని, రైతులకు వ్యాపారులకు సౌకర్యంగా ఉండే విధం గా, ఎవరు నష్టపోకుండా ఉండే విధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందని అన్నారు. నూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చేలోగా మిర్చి పంటను పత్తి మార్కెట్లో కూడా అందుబా టులోకి తీసుకొని రావాలని అన్నారు. గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్, పక్కన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని ప్రస్తుతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తు తం ఇక్కడ మిర్చి ఘాటు అధికంగా అయినం దున మద్దులపల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తు న్నామని అన్నారు. ఖమ్మం ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా అధికారు లు చర్యలు చేపట్టాలని, అగ్ని ప్రమాదానికి గల కారణాలను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మార్కెట్ నిర్మాణం కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాకాలం లోపు మార్కెట్‌కు స్వరూపం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ట్రేడర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో నిర్లక్ష్యం వల్లే అగ్ని ప్రమాదాలు

- బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు డా. శీలం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



నిన్న ఖమ్మం పట్టణం పత్తి మార్కెట్ యార్డులో జరిగిన అగ్నిప్రమాదం పై గురువారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు సందర్శించి రైతులను, వ్యాపారస్తులను కలిసి ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. నష్టపోయిన వారికి తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో రక్షణ లేకపోవడం, నిర్లక్ష్యం వల్ల అగ్ని ప్రమాదం జరిగిందని, మార్కెట్ యార్డ్ లో, గంజాయి,



సిగరెట్ తాగే అల్లరి ముఖాలకు నిలయంగా ఉందని, మార్కెట్లో రైతు ఉత్పత్తులకు రక్షణ కరువైందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. శాశ్వతంగా పూర్తిస్థాయిలో ఫైర్ ఇంజిన్ ను మార్కెట్ లో అందుబాటులో ఉంచడం వలన ఇలాంటి ప్రమాదాలు మళ్లీమళ్లీ జరగకుండా జాగ్రత్త పడొచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొణతం లక్ష్మి నారాయణ, వన్ టౌన్ ప్రెసిడెంట్ గడిల నరేష్ , ఈదుల వీరబద్రం , నకిరికంటి వీరబాద్రం, వీరవెల్లి రాజేష్, అంకటి పాపారావు, సాయిరాం, పిట్టల వెంకటనరసయ్య, పమ్మి అనిత, దాసు, రాము, శంకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ తోడ్పాటుతో... మహిళలు ఆర్థికంగా బలపడాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా అందించే తోడ్పాటును వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం





జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 5 ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ప్రారంభించారు. పెనుబల్లి మండలంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన సాయి డిజిటల్ స్టూడియో అండ్ వీడియో, నైస్ ఫ్యాషన్ డిజైనర్ అండ్ టైలరింగ్, ఎన్ఎన్ బ్యూటీ పార్లర్, ఎంఎన్ ఫ్యాషన్స్ లేడీ వియర్, శ్రీ హనుమాన్ టైలర్స్ యూనిట్ లను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ తోడ్పాటుతో ప్రారంభించిన వ్యాపార యూనిట్లను మహిళలు చాకచక్యంగా నడిపిస్తూ లాభాలు అర్జించాలని తెలిపారు.వ్యాపారాలకు అవసరమైన సామాగ్రిని నాలుగు చోట్ల పరిశీలించి, నాణ్యతతో తక్కువ ధర ఉన్న దగ్గర నుంచి కొనుగోలు చేయాలని, ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ అనుగుణంగా వ్యాపారం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.మహిళలు తాము తయారు చేసే ప్రొడెక్ట్ ప్యాకింగ్, వాటికి బ్రాండింగ్ కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు. మహిళా శక్తి యూనిట్‌లో గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు, చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన సరళి రావాలని, తక్కువ రిస్క్‌తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు నేర్పించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో రాజేందర్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, పెనుబల్లి మండల తహసీల్దార్ ప్రతాప్ ఎంపిడివో అన్నపూర్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మిర్చి క్వింటాళ్లకు రూ.20 వేలు చెల్లించాలి

- ప్రభుత్వ సంస్థ నాఫెడ్ కొనుగోలు చేయాలి
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు నిర్ణయం చేసి కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,బోనకల్ మండల కార్యదర్శి తూళ్లూరు రమేష్ డిమాండ్ చేశారు. బోనకల్ మండలం లక్ష్మీపురం లో తెలంగాణ రైతు సంఘం బృందం మిర్చి తోటలను పరిశీలించిన అనంతరం బొంతు రాంబాబు , తూళ్లూరు రమేష్ మాట్లాడుతూ ధరల స్థిరీకరణ పథకం ద్వారా రాష్ట్రంలో పండించిన మిర్చి జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ సమాఖ్య( నాఫెడ్) ద్వారా కొనుగోలు చేయాలని దేశవ్యాప్తంగా గత రెండు వరస సీజన్లో మిర్చి క్వింటాళ్ల కు ఇరవై మూడు వేల నుంచి 13,14 వేల రూపాయలు ధర పడిపోయి మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు, ఖమ్మం జిల్లాలో లక్షల క్వింటాళ్ల మిర్చి కోల్డ్ స్టోరేజ్ లలో నిల్వ ఉంది అని అన్నారు,గత సంవత్సరం ఎకరం విస్తీర్ణంలో మిర్చి సాగు చేసి



ఇరవై క్వింటాళ్ల దిగుబడి సాధించిన రైతు ధర తగ్గుదల వల్ల సుమారు ఒక లక్ష ఏభై వేల రూపాయలు నష్టం వాటిల్లింది అని అన్నారు, మూడు ఎకరాల సాగు ఉంటే ఐదు లక్షల రూపాయలు పైన నష్టం వాటిల్లింది అని మిర్చి క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు ధర స్థిరీకరణ చేయాల్సిన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పైన ఉంది అన్నారు, ఇప్పటికే వైరస్ వల్ల మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని, అధిక పెట్టుబడులు పెట్టి ఆరకోర దిగుబడులు సాధించిన ధరలు లేకుండా పోవడం తో రైతులు తీవ్ర మనోవేదన గురి అవుతున్నారు అని అన్నారు. నాఫెడ్ ద్వారా సేకరణకు నోడల్ ఏజెన్సీగా మార్క్‌ఫెడ్ నియామకం చేసికొనుగోళ్లు ప్రారంభంచేసి మిర్చి రైతులను ఆదుకోవాలని కోరారు అందుకు అవసరమైన చొరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొండ పాటి నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు కొమ్మి నేని నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు గూడూరి ఉమా, మాజీ ఎంపిటిసి పత్తి రాధా కృష్ణ , రైతు సంఘం నాయకులు గూడూరి వెంకట నర్సయ్య, గుగులోత్ నరేష్, రామకృష్ణ,రైతులు పాల్గొన్నారు.

## వాలి బాల్ టోర్నమెంట్ విజేత కొత్త మారదుబాక టీమ్

- క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొనాలి : ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధి అచ్యుతాపురం గ్రామంలో నిర్వహించినకీ. శే. సోయం నవీన్ కుమార్ మెమోరియల్ రెండు మండలాల స్థాయి వాలీబాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో కొత్త మారేడు బాక టీం ప్రథమ విజేతగా నిలిచింది. ఫైనల్లో ప కొత్త మారడు బాక, చిన బండిరేవు జట్లు పోటీ పడగా హెూరాహెూరీగా జరిగిన మూడు సెట్ ల మ్యాచ్ లో కె.మారోడుబాక జట్టు2-1 సెట్ల తేడాతో విజేతలుగా నిలిచింది. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వాలీబాల్ మ్యాచ్ ను తిలకించిన ఆయన క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొనాలని క్రీడలు శారీరక ధృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని తెలిపారు. యువత నైపుణ్యాల పై దృష్టి పెట్టాలని, దురలవాట్లకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలని సూచించారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో మొదటి బహుమతిని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు ఏ జే ప్రభాకర్( బహుమతి దాత) 15116 రూపాయలు,రెండవ బహుమతిని ములకపాడుకు చెందిన రాంసాయి ఆగ్రోస్, శ్రీ అక్కిన వీరబాబు (బహుమతి దాత) 7516/- లు విజేతలకు అందజేశారు. దాతలకు టోర్నమెంట్ నిర్వాహకకమిటీ ధన్యవాదాలు తెలియజేసింది. ఈ టోర్నమెంట్ మ్యాచ్ రైఫరీలు గా గట్టుపల్లి పూర్ణ చందర్ రావు, సోయం బాలకృష్ణ, ముక్తి జనార్దన్, , మల్లికార్జున్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఏ వి ఎస్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు,మాజీ సర్పంచ్ తెల్లం కృష్ణవేణి, విశ్రాంత ఉద్యోగి ఉద్యోగి, మాజి సర్పంచ్ గట్టుపల్లీ నాగేశ్వర రావు, బుటారి నాగమణి , సోయాం పెంటయ్య, మిచ్చ దుర్గారావు, తెల్లం దర్మయ్య, గట్టుపల్లి రాం ప్రసాద్, శేషగిరి , సోయం నరసింహ రావు, భద్రం , సంతోష్ , శివాజీ, దినేష్, శ్యామ్ సుందర్, కుంజా రవిలు పాల్గొన్నారు.

## తోట గోవిందమ్మతో రేషన్ కార్డుల లబ్ధిదారుల సర్వే



**ఖమ్మం కార్పోరేషన్, కెరటం న్యూస్**

48వ డివిజన్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకం నిరుపేద కుటుంబాల రేషన్ కార్డుల జారి ప్రక్రియలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ అధికారులు అర్హులైన లబ్ధిదారుల సర్వేను డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ పర్యవేక్షణలో గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ సర్వే నిమిత్తం అధికారులు మాట్లాడుతూ సర్వే పారదర్శకంగా ఎటువంటి అపోహలకు గురికాకుండా అర్హులైన లబ్ధిదారులకు తగు సమాచారాన్ని ఇచ్చి వారి ఇంటి వద్దనే పూర్తి సమాచారాన్ని సేకరిస్తామని లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందావలసిన అవసరం లేదని తెలియజేస్తూ ఈ సర్వే కార్యక్రమానికి ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ సర్వే కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు, మాజీ కౌన్సిలర్ వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, మైనారిటీ నాయకులు బాబా, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, తోకల ప్రభాకర్ గుత్తి నవీన్, బాబి నిమ్మల నవీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీబీ ఛాంపియన్ సృష్టికర్త...

- కేంద్రం మెచ్చిన వైద్యుడు...
- డా. వరికూటి సుబ్బారావుకు పలువురు పుట్టిన రోజు శుభాకాంక్షలు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ప్రభుత్వ వైద్యాధికారిగా మండల స్థాయి నుండి జిల్లా టీబీ నివారణ అధికారిగా, కోవిడ్ కష్టకాలంలో జిల్లా ప్రత్యేకాధికారిగా, ఇటీవల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి(డీఎంహెచ్ఓ) గా బాధ్యతలు నిర్వర్తించినా..తాను ఏ బాధ్యతల్లో ఉన్నా ఆ పదవికి వన్నెలు అద్దే నేర్పరితనం, అంకితభావం. నిబద్ధత, నిజాయితీ, పేదలకు వైద్యం అందాలన్న ఆలోచనా పరుడు.. దేశంలో టీబీ చాంపియన్ సృష్టికర్త.. డా.వరికూటి సుబ్బారావు గారికి గురువారం పలువురు టీఎన్జీఓస్ నేతకు, తదితరులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# సేవా దృక్పథంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజలకు వేగవంతంగా సేవలు అందించాలి
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- వేంసూరు మండలంలో తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజల పట్ల సేవా దృక్పథంతో పని చేసి, ప్రభుత్వ వైద్య సేవల పట్ల విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం వేంసూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డ్రగ్స్ (మందుల)నిల్వల సద్వినియోగం, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన, రెస్పాన్స్ అయ్యే విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల



గురించి, ఎన్ని సాధారణ, సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. మందుల వివరాలు ఎప్పటి కప్పుడు అప్డేట్ చేసుకొని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు. ల్యాబరేటరీ పరిశీలించి, ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ లో పరీక్షలకు కావాల్సిన పరికరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. టేలీమానస్ నిర్వహణ గురించి, ఆసుపత్రిలో సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది పని తీరుపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, పద్ధతి మార్చుకోకపోతే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం పట్ల సహించమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు సేవలు నిర్ణీత కాలంలోగా అందజేయాలని, ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిర్యాదులు వస్తే సహించేది లేదని, కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా వేంసూరు మండల తహసీల్దార్ ఎం.ఎ. రాజు, వైద్యాధికారులు డా. కె. ఇందు ప్రియాంక, డా. కె. శ్రీవిద్య, డా. ఎస్కె. హసీనా, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉద్యమాలే రైతులకు ఊపిరి..

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు భాగం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే ఊపిరిగా రైతులు పక్షాన నిలబడతాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు అన్నారు గురువారం గుమ్మడిల్లి సైదారావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తనికెళ్ల గ్రామ శాఖ మహాసభ లో ఆయన పాల్గొని ప్రసంగించారు నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారుల వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేస్తూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు నిరంతరం కుట్ర చేస్తున్నారని వారు ఆరోపించారు ఎన్నికల ముందు రైతులకు హామీలు ఇచ్చిన పాలకులు హామీలను విస్మరిస్తున్నారని వారు పేర్కొన్నారు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని సమరశీల పోరాటాలకు సమేతంగా వాళ్లని వారు పిలుపుని చ్చారు రైతు ఉద్యమాన్ని అనిసి వేసే కుట్రలు మానుకోవాలని లేకుంటే గల్లీ నుంచి ఢిల్లీ దాకా రైతుల ఐక్య ఉద్యమాలు కొన సాగిస్తామని వారు హెచ్చరించారు పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సమగ్ర వ్యవసాయ పంటల మద్దతు ధర చట్టం ఏర్పాటు చేయాలని సాదా బై నామ ద్వారా రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని పంటల బీమా పథకం ఏర్పాటు చేసి అమలు చేయాలని ఏర్పాటు చేసి అమలు చేయాలని గ్రామ గ్రామాన వ్యవసాయ గోదాములు నిర్మించాలని రైతులకు హెల్త్ ఇన్సూరెన్స్ పది లక్షల వరకు వర్తింపు






జరగలా కార్డు లు ఇవ్వాలనివారు ప్రభుత్వాన్ని కోరారు మహాసభలో జిల్లా అధ్యక్షులు కార్యదర్శి దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు సిపిఐ జిల్లా నాయకులు ఎర్రబాబు పివి రావు కూచిపూడి రవి సిపిఐ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు రైతు సంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య ఎస్టియు జిల్లా నాయకులు గడల భాస్కర్ గోపాలరావు రైతు నాయకులు పెద్దమల్ల రత్తయ్య లకావత్తు రాములు భాష నాగరాజు తదితరులు పాల్గొన్నారు తనికెళ్ల గ్రామ శాఖ రైతు సంఘం అధ్యక్షులుగా ఉమ్మడెల్లి సైదరావు ప్రధాన కార్యదర్శిగా లకావత్ రాములు ఉపాధ్యక్షులుగా ఆకుతోట శంకరరావు జి రామారావు బి రామారావు కోశాధికారి పొట్లపల్లి నరేష్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసరావు తో పాటు 13 మందిని సభ్యులుగా మహాసభను ఎన్నుకున్నారు.

# కొత్తగూడెం ఎయిర్ పోర్టుకు అడుగులు..?

- స్థల పరిశీలనకు ఈ నెల 23న రాక
- గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యల పరిశీలన
- పాల్వంచ, కొత్తగూడెంలో పలు ప్రాంతాలలో పర్యటన





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఈనెల 20న ఎయిర్ పోర్టు స్థల పరిశీలన కోసం రావాల్సిన కేంద్రబృందం 23వ తేదీన పర్యటిస్తుందని మంత్రి తుమ్మల తెలియచేశారు. నిన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో చరవాణిలో కేంద్ర బృంద పర్యటన కోసం చర్యలు తీసుకోవాలని కోరగా, ఈ నెల 23న జిల్లాకి బృందాన్ని పంపించేల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ బృందం పాల్వంచ కొత్తగూడెం ప్రాంతాలలో పర్యటిస్తారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. కొత్తగూడెం పాల్వంచ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం పలు భూములు గుర్తించామని అక్కడ సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు. అంతేకాకుండా ఈ సర్వే కోసం నిధులు కూడా మంజూరయ్యాయని (జీవో నెం.5, తేది:04.01.2025 జతచేయడమైనది), అలాగే జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి పలు అనువైన ప్రాంతాలను గుర్తించామని, ఆ ప్రాంతాల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా సర్వే వెంటనే చేపట్టాలని కోరారు.

**23న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన...**

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు 6గురు సభ్యుల ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందంలో ఏరో ప్లానింగ్ ఇంజనీర్ శ్రీ అబ్దుల్ అజీజ్, అర్క్ టెక్ శ్రీ మహ్మద్ సఖీబ్, ఆపరేషన్స్ ఇంజనీర్ శ్రీ ప్రశాంత్ గుప్తా, సి.ఎన్.ఎస్ శ్రీ ఆర్. దివాకర్, ఇంజనీర్ శ్రీ మనీష్ జోన్వాల్, ఎఫ్.పి.డి శ్రీ ప్రవీణ్ ఉన్ని కృష్ణన్ వస్తున్నట్టు తెలిపారు.

ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని, వారు కోరిన రెవిన్యూ డిపార్ట్ మెంట్ (భూ సేకరణ), ఫారెస్ట్, వాటర్ రిసోర్సెస్ మరియు ఏవియేషన్ బృందాన్ని వారికి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. వారి పర్యటనలో భాగంగా సదరు బృందానికి వారు కోరిన సమాచారం ఇచ్చేలా సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని, వారి పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం సిద్ధం చేయాలని కోరారు.

**విమానాశ్రయం తో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం పాల్వంచ ప్రాంతాల రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామిక పరంగా జిల్లా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణయోధ్యగా పేరొందిన భద్రాచలం ప్రాంతానికి దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

**కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు...**

జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం సహకరిస్తున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు గారికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## పత్తి మార్కెట్లో కాలిపోయిన పత్తికి నష్టపరిహారం చెల్లించాలి



**సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నిన్న రాత్రి పత్తి మార్కెట్లో కాలిపోయిన పత్తి బస్తాలకు వెంటనే నష్టపరిహారాన్ని అందించాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పత్తి మార్కెట్లో నిన్న రాత్రి ఆకస్మికంగా పత్తి బస్తాలు మంటల్లో కాలిపోయాయి పత్తి మార్కెట్లో కాలిపోయిన బస్తాలను పరిశీలించడానికి మరియు ఖరీదారులు ఎవరైతే ఉన్నారో ఒక ఖరీదు దారు ఏ ఆర్ కె పాండు గారిని మరియు రమా శ్రీను గారిని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే క్షుణంగా పరిశీలించి వారికి నష్టపరిహారాన్ని ఇప్పించాలని ఆ దిశగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు చొరవ చూపాలని, అలాగే ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఫైర్ ఇంజన్లు మార్కెట్ కి ప్రత్యేకంగా ఉండాలని అదే మార్కెట్ ఆవరణలోనే నిల్వ ఉంచాలని అలాగే సెక్యూరిటీని కూడా ఉంచాలని ఆయన కోరడం జరిగింది. మార్కెట్ షెడ్డు లోపల కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. సెక్యూరిటీ గార్డులు నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఉండాలి. కరెంటు లైన్ లు కూడా స్విచ్ బోర్డ్స్ కూడా రిపేర్లు లేకుండా చూడాలి అప్పుడే రైతుల పంటకు రక్షణగా ఉంటుంది ఇవన్నీ కూడా మార్కెట్ కార్యదర్శి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు ఎల్లంపల్లి వెంకట్రావు, యర్రా గోపి, షేక్ హిమామ్, యర్రా రంజిత్, వ్యాపార వర్గం నాయకులు బండారు వీరబాబు, బజ్జూరి రమణారెడ్డి, పోతురాజు జార్జి, సోమవరపు సుధీర్, రంగు హనుమంతచారి, షేక్ బాబు, హమాలి సంఘం యూనియన్ నాయకులు హెచ్ పీరయ్య, హెచ్ బుజ్జి, నూకల నాగేశ్వరరావు, పంది స్వామి, సరికొండ రాంబాబు, ఆంగోతు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## అబ్బూరి పేరు తొలగించడం హేయమైన చర్య

- భట్టి విక్రమార్క కక్ష సాధింపు చర్యలా..?
- ఆయన పిరికిపంద చర్యకు నిదర్శనం
- బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు







**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర ఎంట్రన్స్ లోని ఆత్కూరు క్రాస్ రోడ్డు నాడు అద్వాన్నంగా అందవిహీనంగా ఉండేది, ఆ సర్కిల్ని అబ్బూరి కుటుంబసభ్యులు వారి సొంత నిధులతో చాలా అందంగా అభివృద్ధి చేశారు అని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. ఆనాటి కలెక్టర్ గౌతమ్ సూచన మేరకు చట్ట బద్దంగా ఆ గ్రామ పంచాయతీ తీర్మానం చేసి సర్కిల్ కి ఆ గ్రామ ప్రజల మనసులు గెలుచుకున్న, ఆ గ్రామ మాజీ సర్పంచ్ అబ్బూరి రామకృష్ణ పేరు పెట్టడం జరిగింది అని కమల్ రాజు అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క పేర్లు మారుస్తూ కాలం వెళ్లబుచ్చడం తప్ప ప్రజలకు ఇచ్చిన 420 హామీలను గాలికి వదిలేశారు అని మండిపడ్డారు. అబ్బూరి రామకృష్ణ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి 50 ఏళ్ల పాటు సేవ చేస్తే వారికి ఇచ్చే బహుమతి ఇదేనా అని కమల్ రాజు గారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అంత సేవ చేసి ప్రజల మనసులు గెలిచిన అబ్బూరి రామకృష్ణ చనిపోతే నాడు భట్టి విక్రమార్క కనీసం చూడటానికి కూడా రాలేదు అని గుర్తుచేశారు. సర్కిల్ కి ఉన్న అబ్బూరి పేరు చేరిపివేసినంత మాత్రాన ప్రజల గుండెల్లో నుండి తీసివేయలేరు అని అన్నారు. ఇటువంటి ప్రజాదరణ కల్గిన నేతల పేర్లు తుడిపి పైశాచిక ఆనందం పొందటం భట్టి విక్రమార్క కు సరైంది కాదు అని అన్నారు. ఇప్పటికైనా అధికారాన్ని, పోలీసులను అడ్డంపెట్టుకుని మధిరలో చిల్లర రాజకీయాలు చేయాలని చూస్తే ఊరుకోబోమని అని లింగాల కమల్ రాజు హెచ్చరించారు.